క్లుప్తంగా

ప్రయోగం విజయవంతం కావాలని పూజలు



ధర్పల్లి: మండల కేంద్రంలోని లిటిల్ హార్ట్స్ విద్యార్థులు చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావాలని పాఠశాల ఆవరణలోని ఆలయం వద్ద గురువారం పూజలు నిర్వహించారు. భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ అత్యంత ప్రతిష్ఠాత్మంగా చేపట్టిన ఈ ప్రయోగం ఎలాంటి ఆటంకం లేకుండా విజయవంతం కావాలని కోరుకున్నట్లు విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ



ఖలీల్‌వాడి : నగరంలోని నాల్గో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ రవి అనారోగ్యంతో మార్చి 1న మృతి చెందడంతో ఆయన భార్య జయ విజయకు రూ. 8 లక్షల చెక్కును ఇన్‌చార్జి సీపీ ప్రవీణ్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ (అడ్మిన్) మధుసూదన్ రావు, ఏసీపీ కిరణ్ కుమార్, ఎస్బీ శ్రీశైలం, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షకీల్ పాషా తోపాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ



నిజామాబాద్‌నాగారం: రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల ఫుట్‌బాల్ టోర్నీలో విజయ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. గురువారం కళాశాల కరస్పాండెంట్ ప్రభాదేవి విద్యార్థులను అభినందించారు. సీహెచ్ హరిణి యాదవ్, సీహెచ్ జాహ్నవి, వి. అక్షిత, మధుశ్రీ, ఎస్.అక్షయారెడ్డి ప్రతిభ చూపారు.

నుడా డైరెక్టర్‌కు సన్మానం



నిజామాబాద్ సిటీ: దళితరత్న అవార్డు గ్రహీత మాజీ కార్పొరేటర్, నుడా డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ దంపతులను తెలంగాణ ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఆకుల లలిత గురువారం ఆయన నివాసానికి వెళ్లి సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణ పనులు పరిశీలన



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని గుడి తండా, శ్రీరాంనగర్ తండా గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను ఎంపీడీవో లింగం నాయక్ గురువారం పరిశీలించారు. పనుల వివరాలను పంచాయతీ కార్యదర్శులు, కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ముదక్‌పల్లిలో నర్సరీని సందర్శించారు. మొక్కలు నాటేందుకు అవసరమైన స్థలాన్ని గుర్తించాలని పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలకు సూచించారు.

సంగీత నృత్య పాఠశాల తనిఖీ



నిజామాబాద్ సిటీ: నగరంలోని సుభాష్‌నగర్ శ్రీ సరస్వతి ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలను గురువారం రాష్ట్ర భాషా సంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ సందర్శించారు. ఈ నెల 22న దాశరథి జయంతి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించేందుకు నిజామాబాద్‌కు వచ్చిన సంచాలకుడు సంగీత నృత్య పాఠశాలను తనిఖీ చేశారు. సంగీతం, నృత్యం అభ్యసించే విద్యార్థుల అభిరుచులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సరిత పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. నైట్ వాచ్‌మెన్, టైపిస్ట్ పోస్టులు లేక పోవటంతో ఇబ్బందిగా ఉందన్నారు.

అభివృద్ధే మా నినాదం

- నాడు ఉద్యమ పార్టీ, నేడు ప్రగతి వైపు దృష్టి
- పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యేలు బిగాల గణేశ్‌గుప్త, జీవన్‌రెడ్డి



12వ డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు బిగాల గణేశ్ గుప్త, జీవన్‌రెడ్డి

నిజామాబాద్‌నాగారం: నాడు ఉద్యమ పార్టీగా నేడు తెలంగాణ ప్రగతి పార్టీగా బీఆర్ఎస్ అందరి మన్ననలను పొందుతూ అభివృద్ధే నినాదంతో ముందుకెళ్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్త అన్నారు. గురువారం 17వ డివిజన్‌లో ఆయన ర్యాలీగా వెళ్లి ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం రూ. కోటితో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో ప్రతి డివిజన్ అభివృద్ధికి రూ. కోటి చొప్పున నిధులు మంజూరు చేశామన్నారు. నగరాన్ని 9 ఏళ్లలో సుందరీకరణ చేశామన్నారు. అనంతరం నగరంలోని 12 డివిజనలో ధర్మపురిహిల్స్‌లో నూతనంగా నిర్మించిన రోడ్డును ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, నగర మేయర్ నీతూ కిరణ్‌తో కలిసి అర్బన్ ఎమ్మెల్యే గణేశ్ గుప్త ప్రారంభించారు. అనంతరం టీయూఎఫ్ఐడీసీ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇద్రిస్‌ఖాన్, కార్పొరేటర్ మీర్ ఇర్షద్‌అలీ, నాయకులు మతిన్, వాజీద్ మాయవార్ సంతోష్,దారం సాయిలు,జీవన్,శ్రీనుపాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ సభకు స్థల పరిశీలన

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ నగరానికి త్వరలో మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్త గురువారం బహిరంగ సభ నిర్వహణ కోసం స్థానిక పాలిటెక్నిక్ గ్రౌండ్‌ను పరిశీలించారు. నగరంలో ఐటీ హబ్, మున్సిపల్ భవనం, వైకుంఠధామాలను మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. ఆ మేరకు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

రేవంత్ మాటలు వక్రీకరించారు



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీలు భూపతిరెడ్డి, అరికెల నర్సారెడ్డి



సిరికొండలో..

డిచ్‌పల్లి: పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్‌పై చెప్పిన మాటలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించి రైతులను తప్పుదోవ పట్టించాలని కుట్రలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీలు డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, అరికెల నర్సారెడ్డి విమర్శించారు. గురువారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అమృతాపూర్ గంగాధర్, పాలసాని శ్రీనివాస్, వాసుబాబు, దర్మాగౌడ్, శ్యాంసన్, సాయిరెడ్డి, ఆనంద్, రత్నాకర్‌గౌడ్, వెంకటేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: రైతాంగానికి రోజు ఎనిమిది గంటలు కూడా విద్యుత్ సరఫరా చేయకుండా 24 గంటల పాటు సరఫరా చేస్తున్నామని బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని ఆరోపిస్తూ పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్ ఆధ్వర్యంలో సిరికొండలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రవి, డీసీసీ కార్యదర్శి ఎర్రన్న, నరేష్, గోవర్ధన్, భూషణ్, నర్సారెడ్డి, నర్సింగ్, సంతోష్, మల్లేష్, జాఫర్, బాల్‌రాజ్‌నాయక్, గౌస్, ముత్తెన్న పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువు తయారీతో ఆదాయం



నాగేంద్రనగర్‌లో తయారు చేసిన సేంద్రియ ఎరువును విక్రయిస్తున్న సర్పంచ్ మంజుల

మోర్తాడ్(బాల్కొండ): ఇండ్ల నుంచి సేకరిస్తున్న తడి చెత్త పొడి చెత్తల ద్వారా సేంద్రియ ఎరువుల ఉత్పత్తి గ్రామ పంచాయతీలకు ఆదాయమార్గంను చూపుతుంది. సేంద్రియ ఎరువులను వినియోగించడంవల్ల రసాయనా ఎరువుల శాతం తగ్గి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుంది. తాజాగా ఏర్గట్ల మండలంలోని నాగేంద్రనగర్ పంచాయతీ ఆధ్వర్యంలో ఉత్పత్తి చేసిన సేంద్రియ ఎరువును 20 కిలోల బస్తాను రూ.200లకు విక్రయించారు. ఇలా విక్రయించిన ఎరువుతో పంచాయతీకి రూ.7వేల ఆదాయం సమకూరింది. చిన్న పంచాయతీలో ఉత్పత్తి చేసిన ఎరువును హరితవనం, హరితహారం మొక్కలకు వినియోగించడంతో పాటు రైతులకు, కిచెన్ గార్డెన్ నిర్వహించేవారికి విక్రయించడం వల్ల కొంత ఆదాయం లభించింది. అతి తక్కువ జనాభా ఉన్న పంచాయతీలోనే మొదటి విడతలో రూ.7 వేల ఆదాయం లభిస్తే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో ఈ ఆదాయం మరింత పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమైతుంది. జిల్లాలో 530 గ్రామ పంచాయతీలు ఉండగా అన్నింటిలోను కంపోస్టు షెడ్‌ల నిర్మాణం పూర్తి చేశారు. కంపోస్టు షెడ్‌లలో తడి చెత్తతో వర్మి కంపోస్టును తయారు చేయాల్సి ఉంది. ఇందుకు అవసరమైన శిక్షణను గతంలోనే ఇచ్చారు. తడిచెత్తను, పొడిచెత్తను వేరు వేరుగా సేకరించడానికి ప్రత్యేక డబ్బాలను సెర్ప్ ద్వారా గతంలోనే ఇంటింటికి పంపిణీ చేశారు. ఇళ్లలోనే తడి చెత్తను వేరుగా పొడిచెత్తను వేరు చేసి పంచాయతీ వాహనాల్లో విడి విడిగా వేయడానికి మహిళా సంఘాల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. జిల్లాలో సేంద్రియ ఎరువుల ఉత్పత్తి లక్ష్యానికి అనుగుణంగా సాగడం లేదనే విమర్శలు ఉన్నాయి. అన్ని పంచాయతీల్లో సేంద్రియ ఎరువులను ఉత్పత్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకవస్తే ఎంతో మేలు ఉంటుందని పలువురు చెబుతున్నారు. పంటల సాగులో సేంద్రియ ఎరువుల శాతం పెంచి రసాయనాల శాతం తగ్గిస్తే ఖర్చులు తగ్గడంతో పాటు నాణ్యమైన పంటలు చేతికి వచ్చే అవకాశం ఉంది. పంచాయతీ ఉన్నతాధికారులు స్పందించి ప్రతి పంచాయతీ పరిధిలో సేంద్రియ ఎరువుల తయారీని ప్రోత్సహించాలని పలువురు సూచిస్తున్నారు.

సంక్షిప్తం

కళాశాలలో తక్షణ ప్రవేశాలు

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఎంపీసీ, బైపీసీలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు శనివారం ప్రవేశాలు కల్పిస్తామని ప్రిన్సిపాల్ గోదావరి ఒక ప్రకటనలో తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

మోపాల్ (నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్‌లో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో మొదటి ఏడాది పూర్వ ప్రాథమిక ఉపాధ్యాయ ఒకేషనల్ కోర్సు (పీఎస్‌టీటీ)లో ప్రవేశానికి అర్హులైన బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హెచ్ఎం జి మాధవీలత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది పదో తరగతిలో ఉత్తీర్ణులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలికలు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు విద్యార్హతతో పాటు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలతో 15న కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

సమస్యలు పరిష్కరించాలి

సిరికొండ: మధ్యాహ్న భోజన ఏజేన్సీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రవి డిమాండ్ చేశారు. తహసీల్ కార్యాలయ ఆవరణలో సమ్మె చేస్తున్న కార్మికులకు వారు సంఘీభావం తెలిపారు. పార్టీ నాయకులు మల్లేష్, భూషణ్, రమేష్, జాఫర్, నరేందర్, జనార్దన్, నర్సారెడ్డి, నర్సింగ్, ముత్తెన్న పాల్గొన్నారు.

కేజీవీల్ ట్రాక్టర్‌కు జరిమానా

మోపాల్ (నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్ప గ్రామానికి చెందిన నిమ్మల ముత్యం ట్రాక్టర్ కేజీవీల్స్‌తో రోడ్డుపైకి రావడంతో రూ.5 వేలు జరిమానా విధించినట్లు ఎస్‌హెచ్‌వో మహేష్ గురువారం తెలిపారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల విద్యుత్ సెక్షన్‌లకు సంబంధించి శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు రూరల్ ఏడీఈ ఆర్ బాలేష్‌కుమార్ తెలిపారు. రూరల్ మండలం సారంగపూర్ సబ్‌స్టేషన్‌లో నిర్వహించే సదస్సుకు హాజరై సమస్యలు పరిష్కారించుకోవాలని సూచించారు.

18 నుంచి జెడ్పీ స్థాయి సంఘ సమావేశాలు

నిజామాబాద్‌నాగారం: జిల్లా పరిషత్‌లో 18 నుంచి 20వ తేదీ వరకు జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు అధ్యక్షతన స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించనున్నట్లు జెడ్పీ సీఈవో గోవింద్‌నాయక్ తెలిపారు.

నేటి నుంచి కళాశాలలో రిపోర్టు చేయాలి

నిజామాబాద్ అర్బన్: పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి విడత సీట్లు పొందిన విద్యార్థులు శుక్రవారం నుంచి 17వ తేదీలోగా కళాశాలలో రిపోర్టు చేయాలని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరామ్ కుమార్ ఒక ప్రకటన తెలిపారు.

నేడు టీఎన్‌జీవో బోనాల పండుగ

సుభాష్‌నగర్: నగరంలో టీఎన్‌జీవో ఆధ్వర్యంలో బోనాల పండుగను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు శ్రీ నవదుర్గా మాతా దేవి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అలుక కిషన్ తెలిపారు. ఓల్డ్ కలెక్టరేట్ మైదానం నుంచి బోనాల ఊరేగింపు ప్రారంభం అవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇంత నిర్లక్ష్యమా ?



నిజామాబాద్ సిటీ: నగరంలో డ్రెయినేజీల్లో మొక్కలు పెరుగుతున్నా పాలకవర్గం పట్టించుకోవడం లేదు. స్థానిక ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆవరణలోని వెల్‌నెస్ సెంటర్ వద్ద డ్రెయినేజీలో మొక్కలను తొగించక పోవడంతో కొన్నిచోట్ల చెట్లు అయ్యాయి.

బదిలీ సందేహాలపై అవగాహన



సిరికొండ: మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయుల బదిలీల సందేహాలపై టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్ అవగాహన కల్పించారు. సీనియారిటీ, కేటగిరి పాయింట్లు, స్పౌజ్ వర్తింపు, ప్రిపరెన్షియల్ కేటగిరి తదితర అంశాలపై ఆయన వివరించారు. జిల్లా కార్యదర్శి గంగాప్రసాద్, ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధరలను నియంత్రించడంలో విఫలం



మాట్లాడుతున్న సయ్యద్ ఖైసర్

ఖలీల్‌వాడి: నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు విఫలం అయ్యాయని కాంగ్రెస్ మైనార్టీ నేత, మాజీ కౌన్సిలర్ సయ్యద్ ఖైసర్ ఆరోపించారు. గురువారం నగరంలోని కిసాన్ గంజ్‌లోని కూరగాయల మార్కెట్‌లో ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలు కిలో టమాటా రూ.200, మిర్చి రూ.140, క్వింటాల్ బియ్యం రూ. 5 వేలు ఖర్చు చేసి కొనలేని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అపరిశుభ్రంగా ఓల్డ్ హౌసింగ్‌బోర్డు కాలనీ



నిజామాబాద్‌నాగారం: చిన్నపాటి చిరు జల్లులకే నగరం అంత జలమయంగా మారుతోంది. నగరంలోని వినాయక్‌నగర్ ఓల్డ్ హౌసింగ్‌బోర్డులో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. వర్షపు నీరు అంతా రోడ్లపై నిల్వ ఉండటంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రెయినేజీలు సక్రమంగా లేకపోవడంతో రోడ్లపై నీరు ముందుకు సాగడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

ఆర్టీసీని ఆదరించాలి

ఆర్మూర్‌టౌన్: ప్రజలు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి అదరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీతపవన్ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న సుమకు దివ్యంగుల బస్‌పాస్‌ను అందజేశారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ఆర్టీసీ కల్పిస్తున్న రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించడం సురక్షితమన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ అశోక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సేవలపై అవగాహన

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్‌లో ఆర్టీసీ కల్పిస్తున్న సేవలపై సిబ్బంది గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ ఆర్టీసీ బస్సు అధికారి అశోక్ మాట్లాడుతూ టీ 9 టికెట్ గురించి, శుభకార్యాలకు, నెలవారి సీజన్ టికెట్, విద్యార్థుల ఫ్రీ బస్ పాస్, తిరుమల, తిరుపతి ఆన్‌లైన్ టికెట్ సౌకర్యాల గురించి గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బీ గంగాధర్, ఎంపీటీసీ వై రాజ్ కుమార్, కార్యదర్శి సుకన్య, సిబ్బంది రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



డిచ్‌పల్లిలో కార్మికుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: పంచాయతీ కార్మికుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించి, ఉద్యోగ భద్రత కల్పించాలని కాంగ్రెస్ రూరల్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ ఆర్.భూపతిరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. సమస్యల పరిష్కారం కోసం డిచ్‌పల్లిలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు గురువారం ఆయనతోపాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్ తదితరులు మద్దతు తెలిపారు. అదేవిధంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ డివిజన్ అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు వాసరి సాయినాథ్, జేపీ గంగాధర్, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి మురళి, భారతి మద్దతు తెలిపారు. నిజామాబాద్ రూరల్ మండలం మోపాల్‌లో కార్మికులతో కలిసి సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంబేడ్కర్‌కు అందజేశారు.



ధర్పల్లిలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు



జక్రాన్‌పల్లిలో..



సిరికొండలో..



మోపాల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి వినతి..

కామన్ సివిల్ కోడ్‌పై ఎమ్మెల్యే వైఖరి చెప్పాలి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీజేపీ కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: కామన్ సివిల్ కోడ్‌పై అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్త తన వైఖరి తెలియజేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని 28వ డివిజన్‌లో కార్పొరేటర్ ఇల్లందుల మమతా ప్రభాకర్ ఆధ్వర్యంలో గడపగడపకూ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించి తొమ్మిదేళ్లలో ప్రధాని మోదీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. దేశాభివృద్ధికి మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధి, అంకితభావంతో పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు బద్దం కిషన్, తిలక్, నరేందర్, సాయిబాబా, బాలకిషన్, చిలుక కిషన్, లక్ష్మీనారాయణ, వినోద్‌రెడ్డి, పవన్, ఆనంద్, హరీష్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ఆర్డీవోగా వినోద్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ ఆర్డీవో రవి ఆర్మూర్ ఇన్‌చార్జి ఆర్డీవోగా విధులు నిర్వహించారు. కాగా కోరుట్ల ఆర్డీవోగా విధులు నిర్వహించిన వినోద్‌కుమార్ ఆర్మూర్ ఆర్డీవోగా బదిలీపై వచ్చారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,100	వెండి (కిలో)	76,000
22 క్యారెట్స్	56,332		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సుడ్	240
		లైవ్	200
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	120	150	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	90	120
జీరకాయ	50	70	దోసకాయ	15	30
దొండకాయ	30	60	ఆలుగడ్డ	17	30
బీర్నీసు	100	120	గోబి గడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబి పువ్వు	60	80
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	60	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	40	60			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బేబి–2023 (తెలుగు)-10.30,4.20, 10.20 సామజవరగమన(తెలుగు)-1.35, 7.30
స్క్రీన్-2	మిషిన్ ఇంపాజిబుల్(తెలుగు)-10.20, 4.25 నాయకుడు(తెలుగు)-1.25 ,7.30 రంగబలి(తెలుగు)-10.35
స్క్రీన్-3	మహావీరుడు(తెలుగు)-10.20,4.30, 7.35 మిషిన్ ఇంపాజిబుల్(తెలుగు)-1.25 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బేబి(తెలుగు)-11.05 6.10 9.45 మిషిన్ ఇంపాజిబుల్(తెలుగు)-2.40
స్క్రీన్-2	మిషన్ ఇంపాజిబుల్ (ఇంగ్లీష్) - 12.00, 3.30, 7.00, 10.30
స్క్రీన్-3	మహావీరుడు(తెలుగు)-10.05, 6.55 ఇన్సిడియోస్(ఇంగ్లీష్)-1.30 రంగబలి(తెలుగు)-4.00 నాయకుడు(తెలుగు)-10.20
స్క్రీన్-4	బోగాన్(తెలుగు)-10.05 సామజవరగమన(తెలుగు)-1.05 నాయకుడు(తెలుగు)-4.05 రంగబలి(తెలుగు)- 4.20 భారతీయ ది(తెలుగు)-10.15
దేవి	మహావీరుడు(తెలుగు)
నటరాజ్	మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)
లలితామహల్	నాయకుడు(తెలుగు)
విజయ్	బేబి